క్లుప్తంగా

నేడు ఎల్లమ్మ బోనాల పండుగ



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రాత్రి నుంచి బోనాల పండుగ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆలయ చైర్మన్ కూనూరు అశోక్, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సింహులు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అడవి నుంచి పుట్టమన్ను తెచ్చి అలంకరించారు. సోమవారం రాత్రి నుంచి కొలువు ప్రారంభం అవుతుంది. ఇందులో భాగంగానే సప్పిడి రాము ఇంటి నుంచి ఏడంత్రాల బోనాలు, కూనూరు అశోక్ ఇంటి నుంచి ఘటం కుండా(పోతరాజు) తీసుకొని ఆలయానికి చేరుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. తాళ్లపెల్లి మోహన్ ఇంటి నుంచి పావనం (అమ్మవారి) ప్రతిమతో బయలుదేరి రాత్రంతా కూడా అక్కడే జాగారాలు చేసి రేణుక ఎల్లమ్మ కథలను వివరిస్తున్నారు. మంగళవారం గ్రామంలోని మహిళలు రేణుక ఎల్లమ్మకు బోనాలను తీసుకురావాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

భారీ వర్షానికి నిలిచిన విద్యుత్ సరఫరా

గోవిందరావుపేట: మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్పటికే పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలతో చేరుకున్న ఎన్నికల సిబ్బందికి మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షంతో సిబ్బంది చాలా అవస్థలు పడ్డారు. ఆదివారం సాయంత్రం 6.30 గంటలకు సుమారు గంటన్నర పాటు కురిసిన వర్షానికి, కరెంట్ పోవడంతో మండలంలోని పలు గ్రామాల్లోకి అప్పటికే చేరుకున్న ఎన్నికల సిబ్బంది నానా తంటాలు పడ్డారు. 8:10 కి మళ్లీ కరెంట్ రావడంతో ఎన్నికల సిబ్బంది, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

జెడ్పీటీసీ కుటుంబానికి మంత్రి పరామర్శ



గోవిందరావుపేట: స్థానిక జెడ్పీటీసీ తుమ్మల హరిబాబు తల్లి టాన్యా రాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రాష్ట్ర మంత్రి సీతక్క ఆదివారం హరిబాబు కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా టాన్యారాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ టాన్యారాణి మరణవార్త తెలిసిన రోజు ఎన్నికల ప్రచారంలో ఉన్నందున రాలేక పోయానన్నారు. హరిబాబు కుటుంబ సభ్యులు నాకు ఎంతో సన్నిహితంగా ఉంటారన్నారు. ఆమె వెంట ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, జెట్టి సోమయ్య, జంపాల చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, నాగేందర్‌రావు, నాగమణి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

మహదేవపూర్‌లోని పోలింగ్ కేంద్రానికి వస్తున్న సిబ్బంది



జిల్లా కేంద్రంలో పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది



ఎడ్లపల్లిలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అధికారులు



పోలింగ్‌కు సర్వం సిద్ధం



మహదేవపూర్ : కాళేశ్వరం ఉన్నత పాఠశాలకు వచ్చిన ఎన్నికల సిబ్బందితో పోలీసులు

చిట్యాల: మండలంలోని 38 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు ఆదివారం ఏర్పాట్లను పూర్తి చేశారు. మండల కేంద్రంలోని 166 పోలింగ్ బూత్ వద్ద మహిళా నిర్వహక కేంద్రంగా ఓటర్లను ఎంతో ఆకర్షించే విధంగా ముగ్గులు, అరటి మొక్కలతో పాటు చలువ పందిళ్లు, మహిళ చిత్రపటాన్ని వేసి తీర్చిదిద్దారు. అలాగే మండంలోని చల్లగరిగ, జూకల్, తిర్మలాపూర్, నైన్‌పాకతో పాటు పలు గ్రామాలలో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎండ తాకిడికి గురికాకుండా టెంట్లు వేశారు. అన్ని సదుపాయాలు కల్పించినట్లు తహసీల్దార్ ఎండీ.ఖాజామొహియుద్దీన్, ఎంపీడీఓ జయశ్రీలు తెలిపారు. మండలంలో మొత్తం 30,339 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో మహిళలు 15,539 ఉండగా, పురుషులు 14,789 మంది ఉన్నారు. అలాగే ఒకరు ట్రాన్స్‌జెండర్ ఉన్నాడు. సోమవారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహిస్తునట్లు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్‌కుమార్‌లు తెలిపారు.

కాటారం మండలంలో 36 కేంద్రాలు..

కాటారం: సోమవారం ఉదయం నుంచి పోలింగ్ ప్రారంభం కానుండటంతో పోలింగ్ అధికారులు, సిబ్బంది ఈవీఎంలతో ఆదివారం సాయంత్రం మండలంలోని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 36 పోలింగ్ కేంద్రాల్లో 36 మంది ప్రిసైడింగ్, 36 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 72 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించనున్నట్లు అధికారులు తెలిపారు. వీరితో పాటు ఐదు సెక్టార్లకు ఐదు మంది సెక్టార్ ఇంచార్జిలు, మైక్రో అబ్జర్వర్లు విధుల్లో ఉండనున్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డు చేయనున్నారు. ఆదివారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. రాత్రి వరకు విద్యుత్ లేకపోవడంతో పోలింగ్ అధికారులు చీకట్లోనే తమ పనులు పూర్తి చేసుకున్నారు.

మొగుళ్లపల్లిలో 37 పోలింగ్ కేంద్రాలు

మొగుళ్లపల్లి: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 37 పోలింగ్ కేంద్రాలలో సోమవారం లోకసభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ సునిత తెలిపారు. 185 మంది పోలింగ్ సిబ్బంది ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను ఏర్పాటు చేశామని ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా 30,084 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. అలాగే పోలింగ్ కేంద్రాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎండీ.హుస్సేన్ పరిశీలించారు.

మొగుళ్లపల్లి: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు సహకరించాలని ఎస్సై బొరగల అశోక్ కోరారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. మండల వ్యాప్తంగా 100కు పైగా సెంట్రల్, స్టేట్ పోలీస్‌బలగాలతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్సై పేర్కొన్నారు. అలాగే మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు.



మొట్లపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ

మహదేవపూర్‌లో 34 పోలింగ్ కేంద్రాలు

కాళేశ్వరం : మహదేవపూర్ మండలంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. మహదేవపూర్ మండలంలో మొత్తం 34 పోలింగ్ కేంద్రాల్లో పురుషులు 12,058, స్త్రీలు 12,876, ఇతరులు 2 వరకు మొత్తం 24,936 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.



కాటారం : పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది



మల్హర్ : నాచారం పోలింగ్ స్టేషన్‌లో..

మల్హర్‌లో 22 పోలింగ్ కేంద్రాలు

మల్హర్: పార్లమెంట్ ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం నిర్వహించే ఎన్నికల్లో భాగంగా మండలంలోని 22 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని మంగళవారం కేంద్రాలకు అధికారులు తీసుక వచ్చారు. మండల వ్యాప్తంగా 21,935 ఓటర్లు ఉండగా పురుషులు 10,746, స్త్రీలు 11,189 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న హెడ్ నర్సు నీరజరాణి

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పృధ్వీ, హెడ్‌నర్సు నీరజరాణి, స్టాఫ్ నర్సులు స్వప్న, అనిత, కవిత, శ్వేత, సంధ్య, సునీత, ఏఎన్‌ఎంలు మీనాక్షి, కోమలాదేవి, ఆస్పత్రి సిబ్బంది మహేందర్, చంద్రశేఖర్, పుల్ల సతీష్‌కుమార్, రాయిని శ్రీకాంత్, ఉప్పుల కిరణ్, రాజేందర్, వనిత, రాధ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో 27 పోలింగ్ కేంద్రాలు



మహాముత్తారం: ములుగుపల్లి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

మహాముత్తారం: మండలంలోని 24 గ్రామ పంచాయతీలను నాలుగు సెక్టార్లుగా విభజించి 27 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో 137 మంది సిబ్బందిని నియమించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం విధుల్లో చేరారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కారు చీకట్లో సిబ్బంది విధులు



మహాముత్తారం: చెట్లను తొలగిస్తున్న ఎస్సై మహేందర్‌కుమార్

మహాముత్తారం: అకాల వర్షంతో మండలంలోని కనుకునూర్, పెగడపల్లి తదితర గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో చెట్లు విరిగిపడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఆయా గ్రామాలకు వెళ్లిన ఎన్నికల సిబ్బంది కొవ్వొత్తులతో విధులు నిర్వహిస్తున్నారు. కనుకునూర్ ప్రధాన రహదారిలో విరిగిపడ్డ చెట్ల కొమ్మలను ఎస్సై మహేందర్‌కుమార్ తన సిబ్బంది తొలగించారు.

జాతీయ సమైక్యతా శిక్షణకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న రాజయ్య

మొగుళ్లపల్లి: హైదరాబాద్‌లో ఈ నెల 14 నుంచి 25 వరకు జరిగే జాతీయ సమైక్యతా శిక్షణ శిబిరానికి మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయుడు ఎల్.కుమారస్వామి, ఏఎన్‌ఓ గుండెల్లి రాజయ్య తెలిపారు. శిబిరానికి 9వ తరగతి విద్యార్థులు టి.రాజ్‌కుమార్, ఆర్. వినయ్, టి.బన్నీ, 8వ తరగతి విద్యార్థులు ఎస్. యాకయ్య, ఎం.స్టెయిన్ దినకరన్, ఎస్.రాకేష్ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల ఆవరణలో ఎన్‌సీసీ అధికారి రాజయ్య పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.



మద్దులపల్లి పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్ లైట్లతో వర్క్ చేసుకుంటున్న సిబ్బంది



కాళేశ్వరం ప్రాథమిక పాఠశాల బూత్‌లో సెల్‌ఫోన్ల లైట్ల వెలుతురులో అధికారులు

ఎన్నికల నిబంధనలు పాటించాలి

టేకుమట్ల: నేడు జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి ఓటరు తప్పనిసరిగా ఏదైనా గుర్తింపు కార్డుతో పాటు ఓటరు స్లిప్పును తనవెంట తీసుకెళ్లాలన్నారు. పోలింగ్ కేంద్రానికి పోలింగ్ ఏజెంట్లు, ఓటర్లు గానీ సెల్‌ఫోన్‌ను వెంట తీసకెళ్ల రాదన్నారు.

భూపాలపల్లిలో జోరుగా వర్షం



కురుస్తున్న వర్షం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి జోరుగా వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కరుస్తున్న వర్షానికి వరదలు పారాయి. వాతావారణం ఒక్కసారిగా చల్లబడింది. కాని భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. నాగారం కొనుగోలు కేంద్రంలో మూడు రోజుల క్రితం కురిసిన వానకు ధాన్యం కొట్టుకుపోగా ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం మళ్లీ తడిసి ముద్దయిందని రైతు కేశబోయిన అనిల్ ఆవేదన వ్యక్తం చేశాడు. అదేవిధంగా సుమారుగా రెండు గంటలపాటు పట్టణంలో పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలకు వచ్చిన అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడిన పరిస్థితి నెలకొంది.

పరామర్శ

మహాముత్తారం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కీర్తిబాయి కుటుంబ సభ్యులను ఆదివారం శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.